క్లుప్తంగా

నేడు ముదిరాజ్ మహాసభ సమావేశం

పటాన్‌చెరు టౌన్: ముదిరాజ్ మహాసభ నూతన కార్యవర్గ సమావేశాన్ని పటాన్‌చెరు పట్టణంలోని ముదిరాజ్ భవన్‌లో శుక్రవారం నిర్వహించనున్నట్లు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు టప్పు కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సపానదేవ్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులకు నియామకపత్రాలను అందజేయడంతో పాటు జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం


నరేష్‌కుమార్

పటాన్‌చెరు టౌన్: వ్యక్తి అదృశ్యమైన ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ నరసయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌కు చెందిన ఆకుల నరేష్‌కుమార్(40) పాశమైలారం పారిశ్రామికవాడలోని కిర్బీ కంపెనీలో ఉద్యోగం పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం డ్యూటీకి వెళ్తున్నానని వెళ్లిన నరేష్‌కుమార్ తిరిగి ఇంటికి రాకపోవడంతో అతడి భార్య లావణ్య ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోగ్య రక్షణకు చెట్ల మందులు దోహదం


కార్యక్రమానికి హాజరైన డీడీఎస్ మహిళలు

ఝరాసంగం(జహీరాబాద్): మానవ ఆరోగ్య రక్షణకు సహజసిద్ధంగా లభించే చెట్ల మందులు ఎంతగానో దోహదపడతాయని డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ కోఆర్డినేటర్ పూలమ్మ అన్నారు. మండల పరిధిలోని పొట్టిపల్లి గ్రామంలో డీడీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యం జాతరను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ రకాల వృక్షాలు, తీగలు, మొక్కలతో మందులు తయారు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా సేంద్రియ విధానంతో సాగుచేసే ఆహార పంటలతో ఆరోగ్యం లభిస్తుందని సూచించారు. కార్యక్రమంలో డీడీఎస్ మహిళా సంఘాల సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

రేపు బతుకమ్మ సంబరాలు

జహీరాబాద్ టౌన్: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న పట్టణంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు నామ రవికిరణ్ గుప్తా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో సాయంత్రం 5 గంటలకు ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. బతుకమ్మలను అందంగా తయారుచేసిన వారికి నామ సుబ్రమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో నగదు, బహుమతులను అందజేస్తామన్నారు. మొదటి బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు అందజేస్తామని తెలిపారు.

భక్తితో ముక్తి పొందాలి

మునిపల్లి(అందోల్): మండలంలోని పెద్దలోడి (లోనికలాన్) గ్రామంలో దత్తాత్రేయ దేవాలయంలో శాంతికోసం గురువారం శాంతిమంత్రం, అఘోరయజ్ఞం, నిర్వహించారు. ఈ సందర్భంగా బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బస్వరాజ్ పటేల్, మాజీ ఉపసర్పంచ్ చిట్కుల సంగయ్య, అశోక్, బస్వరాజ్ భక్తులు పాల్గొన్నారు.

రూ.లక్ష నగదు పట్టివేత

పటాన్‌చెరు టౌన్: ముత్తంగి ఓఆర్ఆర్ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా పటాన్‌చెరు పోలీసులు లక్ష రూపాయలను గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగదుకు ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో నగదును స్వాధీనం చేసుకొని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పజెప్పినట్లు తెలిపారు.

14 మంది బైండోవర్

పటాన్‌చెరు టౌన్: రాబోయే ఎన్నికల నేపథ్యంలో అనుమానాస్పదంగా ఉన్నవారిని ముందస్తుగా గురువారం బైండోవర్‌కు తరలించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు సీఐ లాలునాయక్ మాట్లాడుతూ పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు, అనుమానాస్పదంగా ఉన్న 14 మందిని తహసీల్దార్ భాస్కర్ సమక్షంలో బైండోవర్‌కు తరలించినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా వారిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

వైభవంగా ఉత్సవాలు

జిల్లావ్యాప్తంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారు వివిధ రూపాల్లో గురువారం దర్శనమిచ్చింది. పటాన్‌చెరు పట్టణంలోని నందిగామ గ్రామంలోని మహంకాళి ఆలయంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ గౌరవాధ్యక్షుడు, కార్పొరేటర్ సపానదేవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహూకరించారు.

– సాక్షి నెట్‌వర్క్


పటాన్‌చెరు టౌన్: ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి జ్ఞాపికను బహూకరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


సంగారెడ్డి టౌన్: లలితా పరమేశ్వరీదేవిగా..


ఝరాసంగం: కేతకి ఆలయంలో...


వట్‌పల్లి: అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు


జిన్నారం: లలితాదేవిగా అమ్మవారు


వట్‌పల్లి: బతుకమ్మ ఆడుతున్న మాజీ మంత్రి బాబూమోహన్


సంగారెడ్డి టౌన్: బతుకమ్మ ఆడుతున్న పోస్టాఫీస్ ఉద్యోగులు


వట్‌పల్లి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కనులపండువగా బతుకమ్మ

వట్‌పల్లి(అందోల్): జోగిపేట పట్టణంలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగు పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు, చిన్నారులు ఆడిపాడారు. ఉత్సవాలకు మాజీ మంత్రి బాబూమోహన్ హాజరై సందడి చేశారు. వేడుకలకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు మాజీ సర్పంచ్ డాకూరి గాలయ్య ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా తాగునీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు.

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి ప్రధాన పోస్టాఫీస్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

సంక్షేమం, అభివృద్ధిలో ఆదర్శం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న ఉప్పరి సంఘం నాయకులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్‌లో ఉప్పరి సంఘం ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పరి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతిపక్ష పార్టీల మోసపూరిత వాగ్దానాలు, హామీలను నమ్మొద్దని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఉప్పరి సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికే తమ సంఘం తరపున మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ శాసనమండలి చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు సింధురెడ్డి, పుష్ప, మాజీ కార్పొరేటర్ అంజయ్య, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కుమార్‌గౌడ్, ఉప్పరి సంఘం ప్రధాన కార్యదర్శి అంజయ్య, కోశాధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

క్వార్టర్ ఫైనల్‌కు అంతర్రాష్ట్ర భజన పోటీలు


భజన చేస్తున్న భక్తులు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని భవానీ మందిరం ప్రాంగణంలో కొనసాగుతున్న అంతర్రాష్ట్ర భజన పోటీలు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాయి. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భజన పోటీలు నిర్వహిస్తుండగా తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్రాలకు చెందిన 18 భజన మండళ్లు పోటీల్లో పాల్గొంటున్నాయి. క్వాటర్ ఫైనల్‌కు చేరిన 8 భజన మండళ్ల మధ్య గురువారం రాత్రి పోటీలు జరిగాయి. ఈ నెల 21న ఫైనల్ పోటీలు ఉంటాయని, విజేతకు రూ.50 వేల నగదు అందజేస్తామని నిర్వాహకులు శివకుమార్, నామ రవికిరణ్‌గుప్తా తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పాదయాత్ర


బొంతపల్లిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న నీలం మధు

జిన్నారం(పటాన్‌చెరు): ఎన్ఎంఆర్ వ్యవస్థాపకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు చేపట్టిన 'మీ కొడుకు మీ గుమ్మంలో' పాదయాత్ర కొనసాగుతోంది. గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి, వీరన్నగూడెం గ్రామాల్లో నాలుగోరోజు గురువారం పాదయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాను చేపడుతున్న పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. తనను ఎమ్మెల్యే గెలిపిస్తే గ్రామాల రూపురేఖలు మార్చుతానని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయ భూములపై చిల్లర రాజకీయాలు తగదు

మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

పటాన్‌చెరు: అమీన్‌పూర్ బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయ భూములకు సంబంధించి నిరాధార ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ స్థాయికి తగదని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి హెచ్చరించారు. భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయం ఆవరణలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాన్ని సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆలయ భూములను సర్వే చేయించి ప్రహరీ నిర్మిస్తున్నామని తెలిపారు. గజం భూమి కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమన్నారు. ఈ క్రమంలో ఎన్నికలు వస్తున్నాయని, ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ నిరాధార ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలకు పాల్పడటం తగదన్నారు. ఇప్పటికైనా ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు


వ్యవసాయ పద్ధతులను వివరిస్తున్న విద్యార్థులు

నర్సాపూర్ రూరల్: సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేసుకుంటే ఎన్నోలాభాలున్నాయని కొడిపల్లి మండలం తునికిలోని డి.రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అగ్రికల్చర్ కోర్సు విద్యార్థులు రైతులకు సూచించారు. వారు గురువారం మండలంలోని పెద్ద చింతకుంటలో గ్రామ చిత్ర పటాన్నివేసి వ్యవసాయ సాగు పద్ధతుల గురించి వివరించారు. రసాయన ఎరువుల వాడకంతో జరిగే నష్టం, సేంద్రియ ఎరువులతో వచ్చే లాభాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్, ఉప సర్పంచ్ నాగరాజ్, కేవీకే శాస్త్రవేత్త నల్కర్, భార్గవి, అగ్రికల్చర్ విద్యార్థులు, రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

10 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ, బుధవారాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 10 మందిని అదుపులోకి తీసుకొని గురువారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

వాహనాల తనిఖీలు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలోని గిరిజన గురుకుల పాఠశాల సర్కిల్ వద్ద ఎస్‌ఐ విజయారావు ఆధ్వర్యంలో గురువారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల సమయంలో చేపడుతున్న తనిఖీలకు ప్రజలు సహకరించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కొనసాగుతున్న ఉత్సవాలు

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదలలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి సన్నిధిలో గురువారం కుంకుమార్చన, అభిషేకం తదితర పూజలను నిర్వహించారు. మరో రెండు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తామని దేవాలయ అర్చకులు తెలిపారు.

హుండీ బహూకరణ

నారాయణఖేడ్: ఖేడ్ పట్టణంలోని దత్తాత్రేయ ఆలయానికి గురువారం స్థానిక వాసవీనగర్ గణేష్ మండలి వారు హుండీని బహూకరించారు. ఆలయంలో భజన, కీర్తనల నిర్వహణ కోసం మైక్‌సెట్, నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఇన్వర్టర్ ఆవశ్యకత ఉందని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి దత్తాత్రేయ కృపకు పాత్రులు కావాలని కోరారు.

నేడు మండల సమావేశం

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలో నేడు మండల స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశాన్ని నిర్వహించనున్నట్లు యువత విభాగం మండల అధ్యక్షుడు ఆది రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

పటాన్‌చెరు టౌన్: మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. అమీన్‌పూర్ పరిధిలోని నవ్య చౌరస్తాలో పోలీసులు వాహనాలను తనిఖీలు నిర్వహిస్తుండగా సుల్తాన్‌పూర్‌కు చెందిన నాయకోటి కుమార్ మద్యం తీసుకెళ్తుండగా రూ.7,453విలువ చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

చింతా ప్రభాకర్ విజయం ఖాయం

రూరల్ బ్యాంక్ వైస్‌చైర్మన్ పాండునాయక్


పాదయాత్ర చేస్తున్న అభిమానులు

సదాశివపేట(సంగారెడ్డి): సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలుపు ఖాయమని రూరల్ బ్యాంక్ వైస్ చైర్మన్ పాండునాయక్ ధీమా వ్యక్తం చేశారు. చింతా ప్రభాకర్ గెలుపొందాలని ఆకాంక్షిస్తూ చేపట్టిన పాదయాత్ర కొనసాగుతోంది. ఈ సందర్భంగా పాండునాయక్ మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చింతా ప్రభాకర్‌తోనే సాధ్యమన్నారు. పాదయాత్రకు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆరిఫొద్దిన్ రూ.10 వేలతో పాటు వాటర్‌బాటిల్స్‌ను అందజేశారని తెలిపారు. పాదయాత్ర చేపట్టినవారిలో పాండునాయక్‌తో పాటు దేవయ్య, వినోద్, నవీన్ ఉన్నారు.

విద్యను దూరం చేసేందుకు కుట్ర

టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి



మాట్లాడుతున్న కొండల్‌రెడ్డి

జహీరాబాద్ టౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యారంగాన్ని మనువాద భావజాలంతో నింపడానికి నూతన జాతీయ విద్యావిధానం తీసుకొచ్చిందని టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొండల్‌రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ నియోజకవర్గం స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను గురువారం ముఖ్యఅతిథిగా హాజరైన కొండల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను ప్రవేటీకరణ వైపు నెట్టివేస్తూ పేదలకు చదువులను దూరం చేస్తోందన్నారు. విద్యకు అధిక నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఆశాస్త్రీయ భావజాలానికి వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అసమానతలు లేని సమాజం కోసం శాస్త్రీయ విద్యా సాధనే లక్ష్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు సందీప్, నాయకులు అర్జున్, ఏలియా, కొటేశ్వర్‌రావు, పాల్‌రాజ్, భాస్కర్, రోహిత్, దినేష్, కృష్ణ, మధు పాల్గొన్నారు.

ఏడుగురికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు

పటాచెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం ఏడుగురికి కోవిడ్ ర్యాపిడ్ ఆంటీజన్ టెస్టులు నిర్వహించగా అందరికీ నెగిటివ్ వచ్చిందని, ఆర్టీపీసీ టెస్టులు 10 మందికి నిర్వహించినట్లు నిర్వాహకులు మనోహర్ తెలిపారు.

త్రిపుర గవర్నర్‌ను కలిసిన జైపాల్‌రెడ్డి

జహీరాబాద్ టౌన్: త్రిపుర గవర్నర్‌గా నియమితులైన నల్లు ఇంద్రసేనారెడ్డిని ఆయన నివాసంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్, బీజేపీ నాయకులు జైపాల్‌రెడ్డి గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి ఘనంగా సన్మానించారు. క్రమశిక్షణ నాయకుడిగా ఉన్న ఇంద్రసేనారెడ్డికి బీజేపీ తగిన గుర్తింపును ఇచ్చిందని తెలిపారు.

పత్తి పంట దిగుబడిపై అవగాహన


విత్తనాలపై అవగాహన కల్పిస్తున్న శ్రీకాంత్ రెడ్డి

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో రైతు అందోల్ విఠల్ వ్యవసాయ క్షేత్రంలో గురువారం నూజివీడు పత్తి విత్తనాల పంట దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించారు. నూజివీడు కంపెనీ సీనియర్ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నూజివీడు పత్తిరకం విత్తనాలు వర్షపాతాన్ని తట్టుకొని రసం పీల్చు పురుగులను తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. ప్రతి రైతు నూజివీడు విత్తనాలను వాడి అధిక దిగుబండి పంటను పొందాలని సూచించారు. వీరభద్ర సీడ్స్ డిస్ట్రిబ్యూటర్స్ శంకరప్ప, వినోద్, నూజివీడు సీడ్స్ మార్కెటింగ్ ఆఫీసర్స్ శివకుమార్ పాల్గొన్నారు.

డ్రాప్ బాక్సులతో ఆర్టీసీ ప్రచారం


సిబ్బందితో కలిసి ప్రచారం చేస్తున్న ఆర్టీసీ డీఎం మల్లేశయ్య

నారాయణఖేడ్: బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఈ నెల 18 నుంచి 30వరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసిన నగదు బహుమతులను అందించే కార్యక్రమానికి సంబంధించి గురువారం ఖేడ్‌లో డీఎం మల్లేశయ్య సిబ్బందితో కలిసి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద సిబ్బంది డ్రాప్‌బాక్సులు పట్టుకుని వివిధ చోట్ల నుంచి ఆర్టీసీ బస్సుల్లో వచ్చిన ప్రయాణికులతో టికెట్‌లపై వారిపేరు, ఫోన్ నెంబర్ రాయించి బాక్సుల్లో వేయించారు. గడువు ముగిశాక డ్రా తీసి మెదక్ రీజియన్ పరిధిలో ఎంపికై న ఇద్దరికి రూ.9,900 చొప్పున నగదు బహుమతులను ప్రదానం చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు ముదిరాజ్ మహాసభ సమావేశం

పటాన్‌చెరు టౌన్: ముదిరాజ్ మహాసభ నూతన కార్యవర్గ సమావేశాన్ని పటాన్‌చెరు పట్టణంలోని ముదిరాజ్ భవన్‌లో శుక్రవారం నిర్వహించనున్నట్లు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు టప్ప కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సపానదేవ్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులకు నియామకపత్రాలను అందజేయడంతో పాటు జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం


నరేష్‌కుమార్

పటాన్‌చెరు టౌన్: వ్యక్తి అదృశ్యమైన ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ నరసయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌కు చెందిన ఆకుల నరేష్‌కుమార్(40) పాశమైలారం పారిశ్రామికవాడలోని కిర్బీ కంపెనీలో ఉద్యోగం పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం డ్యూటీకి వెళ్తున్నానని వెళ్లిన నరేష్‌కుమార్ తిరిగి ఇంటికి రాకపోవడంతో అతడి భార్య లావణ్య ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోగ్య రక్షణకు చెట్ల మందులు దోహదం


కార్యక్రమానికి హాజరైన డీడీఎస్ మహిళలు

ఝరాసంగం(జహీరాబాద్): మానవ ఆరోగ్య రక్షణకు సహజసిద్ధంగా లభించే చెట్ల మందులు ఎంతగానో దోహదపడతాయని డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ కోఆర్డినేటర్ పూలమ్మ అన్నారు. మండల పరిధిలోని పొట్టిపల్లి గ్రామంలో డీడీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యం జాతరను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ రకాల వృక్షాలు, తీగలు, మొక్కలతో మందులు తయారు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా సేంద్రియ విధానంతో సాగుచేసే ఆహార పంటలతో ఆరోగ్యం లభిస్తుందని సూచించారు. కార్యక్రమంలో డీడీఎస్ మహిళా సంఘాల సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

రేపు బతుకమ్మ సంబరాలు

జహీరాబాద్ టౌన్: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న పట్టణంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు నామ రవికిరణ్ గుప్తా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో సాయంత్రం 5 గంటలకు ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. బతుకమ్మలను అందంగా తయారుచేసిన వారికి నామ సుబద్రమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో నగదు, బహుమతులను అందజేస్తామన్నారు. మొదటి బహుమతి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు అందజేస్తామని తెలిపారు.

భక్తితో ముక్తి పొందాలి

మునిపల్లి(అందోల్): మండలంలోని పెద్దలోడి (లోనికలాన్) గ్రామంలో దత్తాత్రేయ దేవాలయంలో శాంతికోసం గురువారం శాంతిమంత్రం, అఘోరయజ్ఞం, నిర్వహించారు. ఈ సందర్భంగా బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవదూత గిరి మహారాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బస్వరాజ్ పటేల్, మాజీ ఉపసర్పంచ్ చిట్కుల సంగయ్య, అశోక్, బస్వరాజ్ భక్తులు పాల్గొన్నారు.

రూ.లక్ష నగదు పట్టివేత

పటాన్‌చెరు టౌన్: ముత్తంగి ఓఆర్ఆర్ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా పటాన్‌చెరు పోలీసులు లక్ష రూపాయలను గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగదుకు ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో నగదును స్వాధీనం చేసుకొని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పజెప్పినట్లు తెలిపారు.

14 మంది బైండోవర్

పటాన్‌చెరు టౌన్: రాబోయే ఎన్నికల నేపథ్యంలో అనుమానస్పదంగా ఉన్నవారిని ముందస్తుగా గురువారం బైండోవర్‌కు తరలించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు సీఐ లాలునాయక్ మాట్లాడుతూ పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు, అనుమానాస్పదంగా ఉన్న 14 మందిని తహసీల్దార్ భాస్కర్ సమక్షంలో బైండోవర్‌కు తరలించినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా వారిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

వైభవంగా ఉత్సవాలు

జిల్లావ్యాప్తంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారు వివిధ రూపాల్లో గురువారం దర్శనమిచ్చింది. పటాన్‌చెరు పట్టణంలోని నందిగామ గ్రామంలోని మహంకాళి ఆలయంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ గౌరవాధ్యక్షుడు, కార్పొరేటర్ సపానదేవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహూకరించారు.

– సాక్షి నెట్‌వర్క్


పటాన్‌చెరు టౌన్: ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి జ్ఞాపికను బహుకరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


సంగారెడ్డి టౌన్: లలితా పరమేశ్వరీదేవిగా..


ఝరాసంగం: కేతకి ఆలయంలో...


వట్‌పల్లి: అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు


జిన్నారం: లలితాదేవిగా అమ్మవారు


వట్‌పల్లి: బతుకమ్మ ఆడుతున్న మాజీ మంత్రి బాబూమోహన్


సంగారెడ్డి టౌన్: బతుకమ్మ ఆడుతున్న పోస్టాఫీస్ ఉద్యోగులు


వట్‌పల్లి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కనులపండువగా బతుకమ్మ

వట్‌పల్లి(అందోల్): జోగిపేట పట్టణంలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగు పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు, చిన్నారులు ఆడిపాడారు. ఉత్సవాలకు మాజీ మంత్రి బాబూమోహన్ హాజరై సందడి చేశారు. అదేవిధంగా సంగారెడ్డి ప్రధాన పోస్టాఫీస్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు మాజీ సర్పంచ్ డాకూరి గాలయ్య ట్రస్టు ఆధ్వర్యంలో ఆయన కుటుంబసభ్యులు ఉచితంగా తాగునీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు.

సంక్షేమం, అభివృద్ధిలో ఆదర్శం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న ఉప్పరి సంఘం నాయకులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం పట్టణంలోని లక్ష్మి గార్డెన్‌లో ఉప్పరి సంఘం ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పరి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతిపక్ష పార్టీల మోసపూరిత వాగ్దానాలు, హామీలను నమ్మొద్దని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఉప్పరి సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికే తమ సంఘం తరఫున మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ శాసనమండలి చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు సింధురెడ్డి, పుష్ప, మాజీ కార్పొరేటర్ అంజయ్య, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కుమార్‌గౌడ్, ఉప్పరి సంఘం ప్రధాన కార్యదర్శి అంజయ్య, కోశాధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్ విజయం ఖాయం

రూరల్ బ్యాంక్ వైస్‌చైర్మన్ పాండునాయక్


పాదయాత్ర చేస్తున్న అభిమానులు

సదాశివపేట(సంగారెడ్డి): సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలుపు ఖాయమని రూరల్ బ్యాంక్ వైస్ చైర్మన్ పాండునాయక్ ధీమా వ్యక్తం చేశారు. చింతా ప్రభాకర్ గెలుపొందాలని ఆకాంక్షిస్తూ చేపట్టిన పాదయాత్ర కొనసాగుతోంది. ఈ సందర్భంగా పాండునాయక్ మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చింతా ప్రభాకర్‌తోనే సాధ్యమన్నారు. పాదయాత్రకు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆరిఫొద్దిన్ రూ.10 వేలతో పాటు వాటర్‌బాటిల్స్‌ను అందజేశారని తెలిపారు. పాదయాత్ర చేపట్టినవారిలో పాండునాయక్‌తో పాటు దేవయ్య, వినోద్, నవీన్ ఉన్నారు.

విద్యను దూరం చేసేందుకు కుట్ర

టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి



మాట్లాడుతున్న కొండల్‌రెడ్డి

జహీరాబాద్ టౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యారంగాన్ని మనువాద భావజాలంతో నింపడానికి నూతన జాతీయ విద్యావిధానం తీసుకొచ్చిందని టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొండల్‌రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ నియోజకవర్గం స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను గురువారం ముఖ్యఅతిథిగా హాజరైన కొండల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను ప్రవేటీకరణ వైపు నెట్టివేస్తూ పేదలకు చదువులను దూరం చేస్తోందన్నారు. విద్యకు అధిక నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఆశాస్త్రీయ భావజాలానికి వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అసమానతలు లేని సమాజం కోసం శాస్త్రీయ విద్యా సాధనే లక్ష్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు సందీప్, నాయకులు అర్జున్, ఏలియా, కొటేశ్వర్‌రావు, పాల్‌రాజ్, భాస్కర్, రోహిత్, దినేష్, కృష్ణ, మధు పాల్గొన్నారు.

క్వాటర్ ఫైనల్‌కు అంతర్రాష్ట్ర భజన పోటీలు


భజన చేస్తున్న భక్తులు

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని భవానీ మందిరం ప్రాంగణంలో కొనసాగుతున్న అంతర్రాష్ట్ర భజన పోటీలు క్వాటర్ ఫైనల్‌కు చేరుకున్నాయి. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భజన పోటీలు నిర్వహిస్తుండగా తెలంగాణ, కర్నాటక, మహరాష్ట్రాలకు చెందిన 18 భజన మండళ్లు పోటీల్లో పాల్గొంటున్నాయి. క్వాటర్ ఫైనల్‌కు చేరిన 8 భజన మండళ్ల మధ్య గురువారం రాత్రి పోటీలు జరిగాయి. ఈ నెల 21న ఫైనల్ పోటీలు ఉంటాయని, విజేతకు రూ.50 వేల నగదు అందజేస్తామని నిర్వహకులు శివకుమార్, నామ రవికిరణ్‌గుప్తా తెలిపారు.

కొనసాగుతున్న పాదయాత్ర


బొంతపలిల్లో గ్రామస్తులతో మాట్లాడుతున్న నీలం మధు

జిన్నారం(పటాన్‌చెరు): ఎస్ఎంఆర్ వ్యవస్థాపకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు చేపట్టిన «మీ కొడుకు మీ గుమ్మంలోకి» పాదయాత్ర కొనసాగుతోంది. గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి, వీరన్నగూడెం గ్రామాల్లో నాలుగోరోజు గురువారం పాదయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాను చేపడుతున్న పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. తనను ఎమ్మెల్యే గెలిపిస్తే గ్రామాల రూపురేఖలు మార్చుతానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంఆర్ యువసేన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయ భూములపై చిల్లర రాజకీయాలు తగదు

మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

పటాన్‌చెరు: అమీన్‌పూర్ బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయ భూములకు సంబంధించి నిరాధార ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ స్థాయికి తగదని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి హెచ్చరించారు. భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయం ఆవరణలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాన్ని సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆలయ భూములను సర్వే చేయించి ప్రహరీ నిర్మిస్తున్నామని తెలిపారు. గజం భూమి కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమన్నారు. ఈ క్రమంలో ఎన్నికలు వస్తున్నాయని, ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ నిరాధార ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలకు పాల్పడటం తగదన్నారు. ఇప్పటికైనా ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు


వ్యవసాయ పద్ధతులను వివరిస్తున్న విద్యార్థులు

నర్సాపూర్ రూరల్: సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేసుకుంటే ఎన్నోలాభాలున్నాయని కొడిపల్లి మండలం తునికిలోని డి.రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అగ్రికల్చర్ కోర్సు విద్యార్థులు రైతులకు సూచించారు. వారు గురువారం మండలంలోని పెద్ద చింతకుంటలో గ్రామ చిత్ర పటాన్నివేసి వ్యవసాయ సాగు పద్ధతుల గురించి వివరించారు. రసాయన ఎరువుల వాడకంతో జరిగే నష్టం, సేంద్రియ ఎరువులతో వచ్చే లాభాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్, ఉప సర్పంచ్ నాగరాజ్, కేవీకే శాస్త్రవేత్త నల్కర్, భార్గవి, అగ్రికల్చర్ విద్యార్థులు, రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

10 మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ, బుధవారాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 10 మందిని అదుపులోకి తీసుకొని గురువారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

వాహనాల తనిఖీలు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలోని గిరిజన గురుకుల పాఠశాల సర్కిల్ వద్ద ఎస్ఐ విజయారావు ఆధ్వర్యంలో గురువారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల సమయంలో చేపడుతున్న తనిఖీలకు ప్రజలు సహకరించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కొనసాగుతున్న ఉత్సవాలు

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదలలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి సన్నిధిలో గురువారం కుంకుమార్చన, అభిషేకం తదితర పూజలను నిర్వహించారు. మరో రెండు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తామని దేవాలయ అర్చకులు తెలిపారు.

హుండీ బహూకరణ

నారాయణఖేడ్: ఖేడ్ పట్టణంలోని దత్తాత్రేయ ఆలయానికి గురువారం స్థానిక వాసవీనగర్ గణేష్ మండలి వారు హుండీని బహూకరించారు. ఆలయంలో భజన, కీర్తనల నిర్వహణ కోసం మైక్‌సెట్, నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఇన్వర్టర్ ఆవశ్యకత ఉందని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి దత్తాత్రేయ కృపకు పాత్రులు కావాలని కోరారు.

నేడు మండల సమావేశం

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలో నేడు మండల స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశాన్ని నిర్వహించనున్నట్లు యువత విభాగం మండల అధ్యక్షుడు ఆది రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

పటాన్‌చెరు టౌన్: మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. అమీన్‌పూర్ పరిధిలోని నవ్య చౌరస్తాలో పోలీసులు వాహనాలను తనిఖీలు నిర్వహిస్తుండగా సుల్తాన్‌పూర్‌కు చెందిన నాయకోటి కుమార్ మద్యం తీసుకెళ్తుండగా రూ.7,453విలువ చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఏడుగురికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు

పటాచెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం ఏడుగురికి కోవిడ్ ర్యాపిడ్ ఆంటీజన్ టెస్టులు నిర్వహించగా అందరికీ నెగిటివ్ వచ్చిందని, ఆర్టీపీసీ టెస్టులు 10 మందికి నిర్వహించినట్లు నిర్వాహకులు మనోహర్ తెలిపారు.

త్రిపుర గవర్నర్‌ను కలిసిన జైపాల్‌రెడ్డి

జహీరాబాద్ టౌన్: త్రిపుర గవర్నర్‌గా నియమితులైన నల్లు ఇంద్రసేనారెడ్డిని ఆయన నివాసంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్, బీజేపీ నాయకులు జైపాల్‌రెడ్డి గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి ఘనంగా సన్మానించారు. క్రమశిక్షణ నాయకుడిగా ఉన్న ఇంద్రసేనారెడ్డికి బీజేపీ తగిన గుర్తింపును ఇచ్చిందని తెలిపారు.

పత్తి పంట దిగుబడిపై అవగాహన


విత్తనాలపై అవగాహన కల్పిస్తున్న శ్రీకాంత్ రెడ్డి

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో రైతు అందోల్ విఠల్ వ్యవసాయ క్షేత్రంలో గురువారం నూజివీడు పత్తి విత్తనాల పంట దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించారు. నూజివీడు కంపెనీ సీనియర్ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నూజివీడు పత్తిరకం విత్తనాలు వర్షపాతాన్ని తట్టుకొని రసం పీల్చు పురుగులను తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. ప్రతి రైతు నూజివీడు విత్తనాలను వాడి అదిక దిగుబండి పంటను పొందాలని సూచించారు. వీరభద్ర సీడ్స్ డిస్ట్రిబ్యూటర్స్ శంకరప్ప, వినోద్, నూజివీడు సీడ్స్ మార్కెటింగ్ ఆఫీసర్స్ శివకుమార్ పాల్గొన్నారు.

డ్రాప్ బాక్సులతో ఆర్టీసీ ప్రచారం


సిబ్బందితో కలిసి ప్రచారం చేస్తున్న ఆర్టీసీ డీఎం మల్లేశయ్య

నారాయణఖేడ్: బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఈ నెల 18 నుంచి 30వరకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసిన నగదు బహుమతులను అందించే కార్యక్రమానికి సంబంధించి గురువారం ఖేడ్‌లో డీఎం మల్లేశయ్య సిబ్బందితో కలిసి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద సిబ్బంది డ్రాప్‌బాక్సులు పట్టుకుని వివిధ చోట్ల నుంచి ఆర్టీసీ బస్సుల్లో వచ్చిన ప్రయాణికులతో టికెట్‌లపై వారిపేరు, ఫోన్ నెంబర్ రాయించి బాక్సుల్లో వేయించారు. గడువు ముగిశాక డ్రా తీసి మెదక్ రీజియన్ పరిధిలో ఎంపికై న ఇద్దరికి రూ.9,900 చొప్పున నగదు బహుమతులను ప్రదానం చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు తదితరులు పాల్గొన్నారు.